

పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కమిటీ సభ్యులు

# దేవేందర్‌నగర్‌లో అన్నదానం

• బండకింది ప్రసాద్



అన్నదాన కార్యక్రమం

జవహర్ నగర్, సెప్టెంబర్ 13(ప్రభన్యూస్) : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, దేవేందర్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకుడు బండకింది ప్రసాద్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్య క్రమంలో కాలనీ అధ్యక్షుడు నగేష్, నాయకులు బోవేపల్లి నరసింహులు, రూబీన్, కుమార్, కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# 108 సర్వీస్‌లో ఉద్యోగ అవకాశాలు

ప్రభన్యూస్ ప్రతినిధి, మేడ్చల్ : ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో 108 కాల్ సెంటర్ పని చేయుటకు అభ్యర్థుల నుంచి నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు మేడ్చల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో పాటుగా ఒక సెట్ జీరాక్స్ కాపీలు తీసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ క్రింది నంబర్లకు సంప్రదించాలని 9246171575, 9550520402 లని ఆయన సూచించారు.

**14 నుంచి 20 వరకు ఇంటర్వ్యూలు:**

అభ్యర్థుల భర్తీకి ఈ నెల 14 నుండి 20 వరకు పని దినాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.

**పోస్టుల వివరాలు :**

కస్టమర్ సపోర్ట్ - కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు అభ్యర్థులను నియామకం చేయనున్నారు. వీరు ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఆఫీసర్ విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

**కార్యాలయ చిరునామా:**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ క్యాంపస్. ఇంటర్వ్యూలు వెంగళ్ రావు నగర్- ఎస్.ఆర్ నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్ లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.

**షెడ్యూల్:** భ్రమణ షిఫ్ట్. ఎంపికైన అభ్యర్థులకు వారంలో ఒక రోజు సెలవు ఉంటుంది.

**ఉద్యోగ రకాలు:** పూర్తి సమయం, రెగ్యులర్.

**విద్యార్హతలు :** అభ్యర్థులు గ్రాడ్యుయేట్లు అండర్ గ్రాడ్యుయేట్లు అయి ఉండాలి. అదనపు సమాచారం కోసం అసిస్టెంట్ మేనేజర్ టి. వాసన్ ,హెచ్.ఆర్ .రవీంద్రన్‌ను సంప్రదించవచ్చు.

# సహకార సంఘంలో అవినీతికి తావు లేదు

• ఆంధ్రప్రభ కథనానికి స్పందన

• పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య..



ఆంధ్రప్రభతో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

కుల్కచర్ల, సెప్టెంబర్ 13(ప్రభన్యూస్) : సహకార సంఘం లో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా రైతులకు సేవలను అందించడం జరుగుతుందని కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకం మొదలయ్య అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రభ తో, ఆయన మాట్లాడుతూ, రుణమాఫీ, వడ్డీ చెల్లింపు పై కొంతమేరకు రైతులకు అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం చేసిన జాప్యం వాస్తవమని, కనకం మొగులయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆ , రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన మేరకు రైతులకు పారదర్శకంగా రుణమాఫీ అయిన క్రమంలో రుణాల ను, తిరిగి రైతులకు రుణ సౌకర్యం కల్పించేందుకు కుల్కచర్ల మండల కోపరేటివ్ సొసైటీ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా. తమను ఆశ్రయించి రుణ సౌకర్యం పై అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు పూర్తిగా అవకాశం ఉందని సూచన చేశారు. రైతులకు రుణ సౌకర్యం పై ఉన్న నిబంధనలకు వ్యతిరేకంగా ఏ అధికారి వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. రుణాల కోసం సొసైటీ కార్యానికి వచ్చే రైతులు ఎలాంటి అధైర్య పడకుండా తమను ఆశ్రయించాలని అన్నారు. భాగస్వామ్య నిధులు, వడ్డీ చెల్లింపులపై రైతులకు అవగాహన కల్పిస్తామని ఆయన అన్నారు. అర్హులైన రైతులు పంట రుణాలను వినియోగించుకునేందుకు పూర్తిస్థాయి సేవలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



పావని లైన్స్ ఆవరణలో డెఫాయిల్‌తో కలుషితమైన నీరు



కలుషితమైన నీరుతాగి మృతి చెందిన గొర్రెలు

# డెఫాయిల్ కలిసిన నీరుతాగి ఏడు గొర్రెలు మృతి

చేవెళ్ల, సెప్టెంబర్ 13(ప్రభన్యూస్) : భారీ ట్రక్కుల్లో వినియోగించే డెఫాయిల్ కలిసిన నీరుతాగి ఏడు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటన చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి గ్రామ శివారులలో చోటుచేసుకుంది. గొర్రెల మృతికి కారణమైన పావనిలైన్స్ (ట్రాన్స్‌పోర్ట్) యాజమాన్యంపై బాధిత గొర్రెల కాపరుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే నారాయణపేట్ జిల్లా బండగోడ గ్రామానికి చెందిన లచ్చప్పకు(100), అంజిలప్పలకు(150)గొర్రెలు కలవు. వీరు రాష్ట్రమంతట సంచారం చేస్తూ గొర్రెలను మేపడం వీరి వృత్తి. ఇందులో భాగంగా గొర్రెలను మేపుకుంటూ చేవెళ్ల ప్రాంతానికి వీరు వచ్చారు. ఇబ్రహీంపల్లి శివారులలో ఓ రైతు దగ్గర నుంచి రెండు ఎకరాలు లీజుకు తీసుకుని పావని లైన్స్‌ను నగరంకు చెందిన బాబు అనే వ్యక్తి నిర్వహిస్తున్నారు. ఇక్కడ భారీ వాహనాలకు డెఫాయిల్, గ్రీజ్, టైర్ పంక్చర్‌లు, డ్రైవర్లకు నైట్ హాల్ట్ ఉంటుంది. డెఫాయిల్ వాహనాల్లో నింపే సమయంలో లీకయ్యింది. ఈ పరిసరాల్లో వర్షాలకు నిల్వ అయిన నీటిలో లీకైనా డెఫాయిల్ కలిసి కలుషితమైంది. గొర్రెల కాపరులు ఇటువైపు రాగా గొర్రెలు వెళ్లి ఆ నీటిని త్రాగాయి. 15 నిమిషాల్లో వెంటనే గొర్రెలు కాళ్లు, చేతులు కొట్టుకుని మృతిచెందాయి. జరిగిన విషయాన్ని బాధిత గొర్రెల కాపరులు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. యాజమాన్యం బాధితులపై దురుసుగా వ్యవహారించింది. వెంటనే బాధితులు పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. బాధిత గొర్రెల కాపరుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భూపాల్ శ్రీధర్ పేర్కొన్నారు.

## రూ.5.50లక్షలకు లడ్డూను
# కైవసం చేసుకున్న వంగ శ్రీధర్‌రెడ్డి

చేవెళ్ల, సెప్టెంబర్ 13(ప్రభన్యూస్) : చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో పాత పంచాయతీ వద్ద బాల గణేషుడిని ప్రతిష్టించారు. ఏడు రోజులు పూజలు పూర్తయిన తర్వాత శుక్రవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి చేతిలోని లడ్డూకు వేలం పాట నిర్వహించారు. సదరు వేలం పాటలో గ్రామానికి చెందిన, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్‌రెడ్డి లడ్డూను రూ.5లక్షల50వేలకు కైవసం చేసుకున్నాడు. ఉత్సవ కమిటీ లడ్డూను శ్రీధర్‌రెడ్డికిచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది.

లడ్డూను కైవసం చేసుకున్న వంగ శ్రీధర్‌రెడ్డి



# తుర్క చెరువును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

• ఆంధ్రప్రభ కథనానికి స్పందన • పరిసరాలను పరిశీలించిన మోకిల సీఐ



పరిసరాలను గమనిస్తున్న డీఈ పరమేశ్వర్

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 13(ప్రభ న్యూస్) : శంకర్‌పల్లి మండలంలోని దొంతాన్‌పల్లి తుర్క చెరువు దోచేశారు అనే శీర్షిక ఆంధ్రప్రభలో ప్రచురించిన కథనానికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించారు. డి ఈ పరమేశ్వర్, ఏ ఈ రాధిక, మోకిల ఇన్‌స్పెక్టర్ వీరబాబు చెరువు పరిసరా లను పరిశీలించారు. 2021లో ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరి గిందని, కేసు చేవెళ్ల కోర్టులో కొనసా గుతున్నదని వారు తెలిపారు. ఎవరు అయితే ఇరిగేషన్ అధికారులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేశారో వారందరికీ సమన్లు కూడా వచ్చినట్లుగా పోలీస్ వారి నుండి సమాచారం అందుతుందని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు వెల్లడించారు. ఎవరైతే కబ్జా చేశారో వారిపై చార్జ్ షీట్ నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున తర్వాత తీసుకునే చర్యలు చేపట్టలేక పోతున్నామని ఇక్కడ ఉన్న పరిస్థితిని కోర్టు దృష్టికి తీసుకు వెళ్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 25.09.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942510613 | బొట్టు శ్రీపతి | తండ్రి కీ॥శే॥ బి.లక్ష్మీనారాయణ | తండ్రి కీ॥శే॥ బి.లక్ష్మీనారాయణ 2 56ఎ 23, ఖానామెట్ శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 500 084 | 28/02/2024 | 386630.72 |
| జూబ్లీహిల్స్ | 103942511348 | దామగళ్ల రాము | తండ్రి దామగళ్ల | ప్లాట్ నెం.29, భాగం-బి, ప్రజాసాయి గార్డెన్ రోడ్డు, ఐసిఐసిఐ ఎటిఎం వెనుక అహ్మద్‌గూడ, అహ్మద్‌గూడ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ -501301 | 03/05/2024 | 192910.49 |
| జూబ్లీహిల్స్ | 103942511274 | చాకలి లచ్చయ్య | తండ్రి చాకలి గాలయ్య | 7-22, ఖుర్దుపల్లె, కె.వి.రంగారెడ్డి, రంగారెడ్డి, తెలంగాణ - 501101 | 25/04/2024 | 842981.31 |
| జూబ్లీహిల్స్ | 103942511352 | కొత్తోజు వి.చారి | తండ్రి సత్య నారాయణ | ఇంటి నెం.3-289/1, చౌటుప్పల్, యాదాద్రి, చౌటుప్పల్, తెలంగాణ -508252 | 03/05/2024 | 159622.71 |
| జూబ్లీహిల్స్ | 103942511768 | నల్లగొండ యు కుమార్ | తండ్రి ఎన్.శ్రీనివాసులు | 3-6-384, చింతలకుంట, కె.వి.రంగారెడ్డి, రంగారెడ్డి, తెలంగాణ -500 074 | 29/05/2024 | 119051.84 |

**వేలం తేది : 25.09.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్